# ఆఖరి పేజి

—'అనన్య'

డెస్క్ ముందర కూర్చుని వ్రాస్తున్నాను. నడుం లాగుతోంది. అయినా లెక్కచేయడం లేదు. ఈ కథ తొందరగా పూర్తి చేయాలి. ఇంతవరకూ ఎన్నో కథలు వ్రాసి తెలుగు సాహితీ ప్రపంచంలో మంచి పేరు తెచ్చుకున్న నాకు ఈ కథ ప్రత్యేకంగా అనిపిస్తోంది. ఈ కథని పూర్తి చేసి సాహితీ పురస్కార్ పోటీకి పంపాలనుంది. ఎప్పుడూ నాయిక పక్షంగా వ్రాసే నేను ఈసారి యితివృత్తాన్ని నాయకుడు చుట్టూ అల్లాను. నా నాయకుడు ధైర్యవంతుడు. జీవితంలో ఎట్లాంటి సమస్యలు, కష్టాలు వచ్చినా బేలకాకుండా ధైర్యంగా ఎదుర్కోవాలన్న విషయమే కథాంశం. ఇది చదివి కొంత మందైనా సమస్యల్ని ధైర్యంగా తీసుకోగలిగితే, రచయిత్రిగా నేను చరితార్థురాలైనట్లే.




నా రచనకి ఒక అర్థం కనిపించినట్లని పిస్తుంది. ఈ కథ మొదలుపెట్టబోయే ముందు యితివృత్తానికి సంబంధించిన పూర్తి వివరాలు సేకరించడానికి ఎంతో కష్టపడ్డాను. ఎవరూ వేలెత్తి చూపడానికి ఆస్కారం లేకుండా అన్నీ తయారు చేసుకున్నాను. ఇంత కష్టపడినందుకే ఏమో ఈ కథపైన ఎక్కువ మక్కువ!

వ్రాసినంతవరకు మొదటి నుంచి ఒకసారి చదువుతున్నాను:—

ప్రభాకర్ అందమైనవాడు, చదువు కున్నవాడు, మంచి ఉద్యోగంలో వున్నా వాడు, మధ్యవయసు వాడు, అనుకూలవతి అయిన భార్య, యిద్దరు పిల్లలు వున్నవాడు, అమ్మాయికి పెళ్ళి కూడా చేసేశాడు. అబ్బాయి యింకా చదువు కుంటున్నాడు. అడ్వర్టైజ్‌మెంట్ కంపెనీలో పనితో యివాళ బొంబాయి, రేపు ఢిల్లీ, ఎల్లుండి మద్రాసు యిలా తిరుగుతూ మంచి పరిచయాలు కలవాడు. జీవితంలో కష్టం అంటే ఏమిటో తెలియకుండా అన్నీ సుఖాలే అనుభవించినవాడు. జాలి గుండెవాడు, జాలీ పురుషుడు. చేతిలో బీరు గ్లాసుతో రుబాయిలు పాడేవాడు. తనకి కష్టమేమిటో తెలియకపోయినా కష్టాలలో వున్న వారిని ఆదుకునేవాడు. యాభై సంవత్సరాలు ఎంతో హాయిగా, మజాగా, జల్సా చేస్తూ గడిపిన అతనికి గడ్డురోజులొచ్చాయి. అతని సుఖాలకి, హుషారైన జీవితానికి ఫుల్‌స్టాప్ వచ్చేసింది. భయంకర మహమ్మారి అయిన క్యాన్సర్ జబ్బు వచ్చింది. నడుం నొప్పితో మొదలైన అనారోగ్యం చివరికి 'వెర్టిబ్రా క్యాన్సర్'గా, అది కూడా రెండ వదశలో వున్నట్టుగా తేలింది. నెలరోజుల క్రితం వరకు కళకళలాడుతున్న వాళ్ళ యిల్లు ఒక్కసారిగా చిన్నబోయింది. ఐదు, ఆరు నెలలకన్నా బ్రతకడం కష్టమని తేల్చారు డాక్టర్లు. ఈ విషయం అతనికి తెలియదను కుని, అతని కుటుంబ సభ్యులు, వారికి తెలియదనుకుని అతను ఒకర్నొకరు మోసపుచ్చుకోసాగారు. అతను ఈ విషయాన్ని చాలా గుండె నిబ్బరంతో తీసుకున్నాడు. కాళ్ళు పడిపోయేవరకు అంటే ఒక రెండు నెలలు అలాగే ఆఫీసుకి వెళ్ళి పనిచేసేవాడు. కాళ్ళు కదపలేని స్థితి వచ్చేసరికి మంచం పట్టాడు.

కాళ్ళలో, కిడ్నీలలో, ఆఖరికి మెదడుకి సంబంధించిన నాడి వరకూ వ్యాధి వ్యాపించినా అతని గుండె నిబ్బరం సడలలేదు. ఎవరి ముందు కూడా నేను చచ్చిపోతాను అని కళ్ళ

నీళ్ళు పెట్టుకోలేదు. ఎంత నొప్పి వున్నా "అబ్బా అమ్మా" తప్ప ఎక్కడ గొడవ చేసేవాడు కాదు. కాంప్లెక్స్‌లో బేస్‌మెంట్‌లో వున్న వినాయకుడిని వీల్ చెయిర్‌లో వెళ్ళి దర్శనం చేసుకున్నాడు. కొత్త టెలిఫోన్ డైరెక్టరీ వస్తే తన పేరు ఎక్కడుందో చూపించమని మారంచేసి కళ్ళజోడు పెట్టుకొని తన పేరు అచ్చులో చూసుకుని మురిసి అండర్‌లైన్ చేయించుకున్నాడు.

ఒకసారి ఒక స్నేహితుడు చూడడానికి వచ్చి 'ఎలా వున్నావురా ప్రభూ?' అంటే 'ట్రీట్‌మెంట్‌కి యింప్రూవ్‌మెంట్ కనిపిస్తోందిరా, బాగానే వున్నాను. ఈ కాళ్ళు కొంచెం మంచిగా అయిపోతే రమని, పిల్లల్ని ఎటన్నా వెకేషనికి తీసుకువెళ్ళాలి' అని మాట తప్పించేసి రిమోట్‌తో ఛానల్ మార్చి 'చూడు, చూడు ద్రవిడ్ ఎంత బాగా ఆడుతున్నాడో' అన్నాడు.

రేడియో తెరపీ అని, రక్తం ఎక్కించడం అని హాస్పటల్‌కి వెళ్ళినపుడు డాక్టర్లు రమతో నిజంగా ప్రభాకర్‌గారి ధైర్యాన్ని మెచ్చుక లేకుండా వుండలేమండి. ఈ ట్రీట్‌మెంట్లన్నీ కొంతవరకూ ఉపశమనం యివ్వడానికే తప్ప, అతని రోగం నయమవదని, పరిస్థితి తెలుసుకుని కొంచెం ప్రాక్టికల్‌గా ఆలోచించి, ప్రవర్తించమని చెప్పేవారు. తన రోగం నయమౌతుందని బలమైన నమ్మకం వున్న వాడో లేక నయమవుతుందని తన్ను తాను మోసం చేసుకుంటున్నాడో అర్థమయ్యేది కాదు.

భార్య, పిల్లలు, తల్లి, తమ్ముళ్ళు, అతనిని పగలు, రాత్రి అనకుండా, విసుక్కోకుండా సేవ చేశారు. డ్యూటీలు వేసుకొని అంత అనారోగ్యంతో కూడా ఒళ్ళు తుడిపించుకుని లుంగీ, కుర్త మార్పించుకుని, తల దువ్వించుకుని చాలా శుభ్రంగా వుండేవాడు.

ఇంతవరకు నా కలం చాలా వేగంగా సాగింది. ఇక్కడ మొండికేసింది. నా ?? కూడా ఫెయిలయిపోయింది. తర్వాత మలుపు ఎట్లా తిప్పాలో, ఎలా ముగించాలో తెలియడం లేదు. ఏదో ఒకటి రెండు ఆలోచనలు తట్టినా అవి పేలవంగా అనిపించాయి. నాకే నచ్చని ముగింపు పాఠకుల నెత్తిన రుద్దలేను. అంత ధీరోదాత్తుడిగా చిత్రించిన నా నాయకుడు దరిలా మామూలు మరణం పొందడం నాకు తృప్తిలేదు. కోమాలోకి వెళ్ళిపోయి, మనస్మారకంలో లేకుండా




ఏదో ఒక రోజు ప్రాణం పోవడం అన్నది క్యాన్సర్ రోగికి సహజం. కాని అలాంటి మరణం ప్రభాకర్‌కి యివ్వడానికి మనసొప్పడం లేదు. పోనీ ఏదో మిరాకిల్ సృష్టించి అతని రోగం మటుమాయం చేసి కొత్త జీవితం యిస్తే ఎలా వుంటుంది? ప్చ్.. మరీ సినిమాటిక్ వుంటుంది తప్ప సహజంగా వుండదు. ఆలోచిస్తున్నాను. నడుం బాగా పీకుతోంది. అయినా వ్రాసున్నాను. ఇలా వ్రాశాను' ప్రభాకర్ ధైర్యం చూస్తే చాలా ఆశ్చర్యమనిపిస్తుంది. ఆయన యిదొక ఛాలెంజ్‌లాగా తీసుకుంటున్నారో, విధి లేదు కనుక ధైర్యం నటిస్తున్నారో తెలియడం లేదు. ఈ పరీక్షలో భగవంతుడు ఓడిపోయి ప్రభు గెలిస్తే ఎంత బాగుంటుంది? అని ఆరోజు డాక్టర్ రమతో అన్న మాటలు ప్రభాకర్ విన్నాడు. వేదనతో కూడిన నవ్వు వచ్చింది. బ్రతుకంతా నవ్వుతూ గడిపిన తను ఏడవడు. ఏడుస్తూ చావడు. చావు ఎప్పుడో ఒకప్పుడు రావలసిందే. అది తన విషయంలో కొంచెం ముందుగా వచ్చింది. బాధలు పెట్టి తనని తీసుకువెడుతుంది. ఎంత బాధ అయినా సరే మౌనంగా భరిస్తాడు. పూర్వజన్మ పాప ఫలం అయి వుంటుంది యిది. తన మరణం నుంచి తన కుటుంబ సభ్యులకి ఏ బాధ కలగకూడదు. అదే తన కోరిక. ఆర్థికంగా యిబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేసే యిడమయింది. ఆలోచనల లోంచి ప్రభాకర్ బయటికి వచ్చి తన కళ్ళు వత్తుతున్న రమని తదేకంగా చూశాడు.

'రమా, యిలా దగ్గరగా రా' అన్నాడు.

'ఏమిటండి, ఏం కావాలి, దాహంగా వుందా? ఏదైనా తాగుతారా?' బాధని లోపల దాచుకుని మామూలుగా అడిగింది.

'ఏమీవద్దు, నిద్ర, విశ్రాంతి లేకుండా మూడు నెలల నుంచి రాత్రి, పగలనక నాకు సేవ చేస్తున్నావు. నేను ఎప్పుడూ నీకు సేవ చేయలేదు' అన్నాడు.

'బాగుంది ఒకరికొకరు చేసుకోమా? నాకే రోగం వస్తే మీరు నన్ను యిలాగే చూసుకోరా!' అంది రమ.

రమ నోరు వేలితో మూసి 'వద్దు, నీకే రోగం రాకూడదు. నువ్వెప్పుడూ ఆరోగ్యంగా, సంతోషంగా వుండాలి. అదే నా కోరిక' అంటూ ఆమె నుదిటి మీద బొట్టు చుట్టూ వేలితో రాసాడు.

తర్వాత ఏం వ్రాయాలో తోచడం లేదు. కథ ముగింపు తోచక నేను సతమతపడుతుంటే ఈ నడుమునొప్పి నన్ను నలిపేస్తోంది. కూర్చుని, కూర్చుని వ్రాస్తున్నందుకే నడుము పట్టేసినట్లుంది. కాయితాలు వరసగా పెట్టి దాని మీద పేపర్‌వెయిట్ పెట్టి మెల్లిగా మంచం మీదికి చేరుకున్నాను. మంగమ్మని పిలిచి జండుబామ్ రాయమన్నాను. రాత్రంతా నొప్పి తగ్గలేదు.

పొద్దున్నే మంగమ్మ డాక్టర్‌కి చూపించుకోమని పోరింది. సంసారం లేని నాకు మంగమ్మ తోడు, నీడ, అమ్మ చెల్లెలి దగ్గర కొన్నిరోజులు, నా దగ్గర కొన్ని రోజులు గడుపుతుంటుంది. నా ఫ్రెండ్ డాక్టర్ సుశీలకి ఫోనులో నా బాధ చెప్పుకున్నాను. తనేవో పట్టీలు, మాత్రలు చెప్పింది. అవి ఒక కోర్సు వాడినా గుణం కనిపించలేదు. సుశీల ఏవేవో పరీక్షలు చేయించింది. పూరి


## రూ. 2,50,000/-ల విలువైన బహుమతులు గెలుపొందండి

| | | |
|---|---|---|
| | | |
| | | |
| | | |

ప్రత్యేక బహుమతి:
హీరోహండా మోటార్ సైకిల్ (లేదా) ఛేతక్ స్కూటర్ (లేదా) కలర్ టి.వి.

| | | |
|---|---|---|
| 11 | 16 | 9 |
| 10 | 12 | 14 |
| 15 | 8 | 13 |

కన్సోలేషన్ బహుమతులు:
మ్యూచువల్ బెనిఫిట్ పథకము ప్రకారం కెమేరా, టూ-ఇన్-వన్, ట్రాన్సిస్టర్, శారీస్, రిస్టువాచ్.

పై నమూనాలో వలె పోస్టుకార్డు/ ఇన్‌లాండ్ లెటర్ / ఎన్వెలప్‌పై 9 ఖాళీ గడులను గీయండి. 9 నుంచి 17 వరకు గల అంకెలను ఉపయోగిస్తూ నిలువుగా, అడ్డముగా, ఏటవాలుగా ఎటు కూడినా మొత్తం 39 రావాలి. ఒక అంకెను ఒక్కసారి మాత్రమే వుపయోగించాలి. మీ ఎంట్రీలను ఆర్డినరీ మెయిల్ ద్వారా 10 రోజులలోగా పంపండి. ముందుగా చేరిన 20 ఎంట్రీలకు టైటాన్ వాచ్ గోల్డెన్ చైన్ బహూకరించబడును.

BHARAT ENTERPRISES (C-22)
POST BOX No 9298 DELHI-110 092

నుంచి అమ్మని పిలిపించింది. చాలా నెమ్మదిగా బాంబు పేల్చింది, నాకు క్యాన్సర్‌వ్యాధి వచ్చిందని, ఏం భయపడకు, రేడియం ట్రీట్‌మెంట్ ఒక 10 సిట్టింగులు తీసుకుంటే నయమౌతుంది అని ధైర్యం చెప్పింది. నన్ను ఆస్పత్రిలో చేర్పించింది.

క్యాన్సరని తెలియగానే భయం కంటే ఒక ఆశ్చర్యమైన భావం కలిగింది నాలో. నా నాయకుడికి సృష్టించిన వ్యాధే నాకు రావడం!!! ఇదేమిటి, ఎందుకిలాగయింది? సృష్టికర్త తన పాత్రల బాధలు అనుభవించడమేమిటి? ఇంతకుముందు యిలాంటి విచిత్రమైన, అరుదైన సంఘటనలు ఒకటి రెండు విన్నాను. 'ది పిక్చర్ ఆఫ్ డొరియన్ గ్రే' కథలో కథానాయకుడు చెడ్డవాడు. అతను ఒక్కొక్కసారి చెడ్డపని చేసినప్పుడల్లా అతని చిత్రంలోని ముఖంలో మార్పులు, క్రూరత్వం కనిపిస్తుంటాయి. అలాగే ఆ మధ్య వచ్చిన ఎక్జార్సిస్ట్ సినిమాలో దెయ్యం పట్టిన పాత్రగా నటించిన అమ్మాయి తర్వాత సైకియాట్రిస్ట్ దగ్గర వైద్యం చేయించుకోవలసి వచ్చిందట. ఎందుకంటే తనకి నిజంగానే దయ్యం పట్టిందని నమ్మిందట. అమె, అలాగే ఈ పాత్రని సృష్టించడంలో నా యిన్వాల్వ్‌మెంట్ ఎక్కువై, నేను కూడా ఒక మానసిక రోగిన్నై బాధలు అనుభవిస్తున్నట్టు ఫీలవుతున్నానేమో. అంతే అయి వుంటుంది. ఈ హాస్పటల్ నుంచి యింటికి వెళ్ళగానే నేను మామూలు మనిషి అవుతాను అనుకున్నాను. ఈ ఆలోచన కొంచెం వూరట నిచ్చింది.

నేను పారబడ్డానని యింటికి వచ్చిన తరువాత తెలిసింది. నా బాధలు తగ్గకపోగా ఎక్కువయ్యాయి. చాలా సమయం మంచం మీద పడుకుని గడిపేస్తున్నాను. పుస్తకాలు చదవాలని కానీ, టి.వి. చూడాలని కానీ, ఇంటికి వచ్చిన వారితో సరదాగా గడపాలని కాని అనిపించడం లేదు. ప్రభాకర్ నన్ను వెంటాడుతున్నాడు. ఆ రాత్రి కలలో ప్రభాకర్ కనిపించాడు. ముఖం వాలిపోయి అదోలా వున్నాడు. నాకు అన్ని బాధలు యిచ్చి అనుభవించమన్నావు. పూర్వజన్మ పాపాలు అన్నావు, మరి నువ్వు కూడా అనుభవించాల్సిందే. సుఖాన్న వున్న ప్రాణాన్ని తీసుకెళ్ళి కష్టాల పాలు చేశావు. హాయిగా భార్య, పిల్లలు, మనవలతో గడిపినట్టు వ్రాసి వుండవచ్చు కదా. ట్రాజడే వ్రాసి చదివిన వారి మనస్సులు బరువై, కళ్ళు తడై పాఠకులు బాధపడితే అప్పుడు నీకు తృప్తౌతుందా? నాదై పోయింది, యిక నువ్వు పడు నీ పాట్లు. ఓ ట్రాజడీ క్వీన్' అంటూ కోపంగా అరిచాడు. వెంటనే మెలకువ వచ్చింది నాకు. కష్టాలు వచ్చినా ధైర్యంగా వుండాలని అందరికీ చెప్పాలని ఈ పాత్ర సృష్టించాను కాని అతనిని బాధల పాలు చేయ్యడానికి కాదు. అయినా అది ఒక పాత్ర మాత్రమే మరి నేనో నెత్తురు, మాంసం వున్న మనిషిని. నిజజీవితంలో బాధలను భరిస్తున్న దానిని. ఇది జీవితం, అది కథ. రెండూ ఒకటే ఎలా అవుతాయి?

ఏది ఏమైనా ఒక విషయం నాకు స్పష్టంగా తెలిసింది. ప్రభాకర్ పడ్డ బాధలన్నీ నేను పడాల్సిందే. నా రచనా వ్యాసంగం అంతమౌతోంది. నా చేయి కలం పట్టి వ్రాయగలిగినన్ని రోజులు నేను వ్రాసేసుకోవాలి. నా మనసు, మెదడు పని చేయగలిగిన రోజులలో నా ఆలోచనలకి ఒక రూపం తెచ్చేయాలి. ఇంక ప్రభాకర్ కాదు, కాలము, మృత్యువు నన్ను వెంటాడుతాయి. దీపం వుండగానే ఇల్లు చక్కపెట్టుకోవాలన్నట్టు. నా ఆలోచనలు ఆరిపోయేలోపల వాటికి రూపాలని యిచ్చేయాలి.

ఒక నిశ్చయానికి వచ్చి మెల్లిగా నా అసంపూర్తి కథల కాయితాలు తీసుకున్నాను. ఈ ప్రభాకర్ కథకి ముగింపు చేయాలి. లేకపోతే అతనికి విముక్తి లేదు. నాకు తృప్తి రాదు. నేలలో ప్రభాకర్ పాడైపోయింది అన్నాడు. అంటే అతని పాత్రకి తెరపడిపోయినట్లే. కథలోని పాత్ర నాకు ముగింపు చెప్పినట్లయింది. ఇంక వ్రాయడం మొదలుపెట్టాను. 'రమతో మాట్లాడిన కొంచెం సేపటికి ప్రభాకర్ కళ్ళు మూసుకుని నిద్రపోయాడు. రాత్రి నాలుగైదుసార్లు లేచి మూలుగుతూ వుండే ప్రభాకర్ చప్పుడు చేయకపోయేసరికి అనుమానం వచ్చి చూస్తే కదలలేదు. డాక్టర్ వచ్చి అతను చనిపోయినట్టు ధృవపరిచారు. నిద్రలో గుండె ఆగిపోయినట్టు చెప్పారు. మీరు యింకా అదృష్టవంతుడు. ఇంకా ఎక్కువబాధ అనుభవించకుండా పోయారు. అని కూడా అన్నారు. అతని గుండె నిబ్బరాన్ని మెచ్చుకున్నారు. అమ్మయ్య కథ ముగించగలిగాను. కథకి ఆఖరి పేజీ అని పేరు పెట్టాను. కవరులో కాయితాలు పెట్టి సాహితీ పురస్కార్ అడ్రసు వ్రాసి అమ్మకిచ్చి అది మర్నాడు పొద్దున పోస్టులో పంపించమని చెప్పాను. ఒంట్లో బాగుండనప్పుడు ఈ వ్రాతలేమిటి అని అమ్మ విసుక్కుంది.

పిచ్చి అమ్మ ఈ కథ ముగించిన తృప్తి ఎంత వుందో ఆమెకేం తెలుసు? కళ్ళు మూసుకున్నాను. ప్రభాకర్ చిరునవ్వు నవ్వుతూ కనబడ్డాడు. సారీ, ప్రభాకర్ నీకు బాధలిచ్చినందుకు. నిన్ను పాఠకుల మనస్సులలో నిలిచిపోయేట్లు చెయ్యాలనుకున్నాను, కానీ వేరే ఉద్దేశ్యం లేదు. కానీ నీ ధైర్యం నాకు లేదు ప్రభాకర్ అనుకున్నాను. నొప్పితో విలవిలలాడాను. నిద్రరాలేదు.

ఉపశ్రుతి: కొన్నిరోజుల తర్వాత దిన పత్రికలన్నిటిలో ఒక వార్త వచ్చింది. ప్రముఖ రచయిత్రి శ్రీమతి జాగృతి నిన్న రాత్రి మరణించారు. ఆమె కొద్దికాలంగా అస్వస్థతతో వున్నారు. ఆమె చివరగా వ్రాసిన ఆఖరిపేజీ కథకి సాహితీ పురస్కార్ బహుమతి లభించింది. శారీరక బాధలు భరించలేక నిద్ర మాత్రలు వేసుకుని ఆమె జీవితం ముగించారు. ●

## ఆ మట్టి మాత్రం

అర్థ శతాబ్దపు కంపు కాల్వలో
స్నేహమనే రాయి విసురుతూ
గాయం మీద గంధకం పోస్తూ
తెర వెనక్కి జరుపనున్న లజ్జ, అభిమానం
తగుదునంటూ అందలం ఎక్కి కులికే అవమానం
వీధిన పడ్డ కొన్ని నల్ల గుడ్డ పేలికలు
వైన వైనాలుగా బోల్డంత వాంతి జేసుకున్న
మీడియా వికారం
అన్నింటికీ గుడ్డి సాక్షిగా - ఏంటికాలం!

క్రౌర్యానికి తలలు వాలిన చోట-
బావిలో దూకుతూ ఊపిరులంత వాయువుల్లో
కలిసిన చోట
నిటారుగా లేచిన స్థూపాన్ని సందర్శనంలో
స్పృశించిన చోట
అక్కడే కాదు
దేశమంతా వ్యాపించిన చీత్కారం- కసి
....
త్యాగాలు వృథా కావనే అంటావు
ఆ మట్టి మాత్రం...

-వేణూ సంకోజు